325)లలిత

ప॥ విచార మెన్నడు లేదు వీరిడిజీవులకును। పచారించేరు బ్రదుకు బ్రహ్మనాటనుండియు॥

చ॥ పొద్దువొడచుటయును పొరి గూగుటయె కాని। అద్దుకొని మిగులుగ నందేమి లేదు।
వొద్దిక బుట్టుటయును వుడుగ జూచుటెకాని। కొద్దితోడ గాలమేమి గుర్తై నిలువదు॥

చ॥ అన్నము భుజించేదియు నాకలి గొనేదెకాని। యెన్నికకు జెప్పిచూప నేదియు లేదు।
ఇన్నిట దిరిగాడేది ఇంటికి వచ్చేదే కాని। పన్ని తననిలుకడ భావించ లేదు॥

చ॥ జవ్వనము మోచేదియు సరి ముదుసేదే కాని। తవ్వి కట్టుకొనే దేది దాచే దేది।
నవ్వుతా నలమేల్మంగనాయక శ్రీవేంకటేశ। రవ్వల నీ వేలికవు రక్షించు మికను॥